క్లుప్తంగా

మంత్రి ఉత్తమ్ పర్యటనను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై అడవి దేవులపల్లిలో ఆదివారం నిర్వహించనున్న సమీక్ష సమావేశానికి ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రానున్నారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పర్యటనకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆయన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, శ్రీనివాస్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం


దాతలకు రశీదు ఇస్తున్న ఆలయ ఉద్యోగి

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శాశ్వత నిత్యాన్నదాన కార్యక్రమానికి శనివారం నల్లగొండ జిల్లాకు చెందిన భక్తులు విరాళం అందించారు. మిర్యాలగూడకు చెందిన కె.సత్యనారాయణ – సూర్య కుమారి రూ.లక్ష విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేసి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ పర్యవేక్షకుడు లింగాల సాయిబాబు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ


విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : కేరళలోని వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని సీపీఎం ఆధ్వర్యంలో శనివారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ.. అకాల వరదల వలన ప్రజలు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, వేలాదిమంది నిరాశ్రయులు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లు గౌతంరెడ్డి, అయూబ్, కోటిరెడ్డి, గోవర్ధన, ఊర్మిళ, మల్లయ్య, దేశిరాంనాయక్, వెంకట్‌రెడ్డి, కరీం తదితరులున్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ అర్బన్ : పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ మిర్యాలగూడ డిపో గౌరవ అధ్యక్షుడు మహ్మద్ సయిద్ అన్నారు. శనివారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిపో కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జమాల్‌గౌడ్, నాయకులు బాసాని వెంకటయ్య, కోటయ్య, రాజేష్, సైదయ్య, రామయ్య, లింగయ్య, వెంకన్న, శ్రీను, సాయన్న పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్


కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

కొండమల్లేపల్లి : పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డును ఆనుకొని ప్రమాదకరంగా ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు మార్గం ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు, వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నాగార్జునసాగర్ పూర్తిగా నిండడంతో హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్‌కు కొండమల్లేపల్లి మీదుగా వెళ్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు మార్గం పక్కనే ఈ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడం వల్ల ఎప్పుడైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ వలయం ఏర్పాటుచేయాలని విద్యుత్ అధికారులను పలువురు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. రైతులకు కష్టం

- పెద్ద చెరువు తూములో రాళ్లు ఇరికించిన అధికారులు
- 1200 ఎకరాలకు అందని సాగునీరు
- ఎయిర్‌పైప్‌ల ద్వారా నీటిని తోడుకుంటున్న రైతులు


డీఎస్–2 తూములో ఇరుక్కుపోయిన రాయి


డీఎస్–2 తూము దగ్గర ఎయిర్ పైపులు ఏర్పాటు చేసుకున్న రైతులు

త్రిపురారం : మండలంలోని ఎన్నెస్పీ అధికారుల నిర్లక్ష్యం వల్ల 1200 ఎకరాలకు సాగు నీరు సకాలంలో అందక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. చెరువుకు సమీపంలో పొలాలు ఉన్నా సకాలంలో సాగు నీరు అందక దిగాలుగా ఎదురుచూస్తున్నారు. చెరువు తూముల్లో లీకేజీలను అరికట్టేందుకు అధికారులు బండరాళ్లు ఇరికించారు. ప్రస్తుతం అవి బలంగా ఇరుక్కుపోయాయి. దీంతో రైతులు చేసేది ఏమి లేక గతంలో ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్ల ద్వార పొలాలకు నీరు అందించాల్సిన పరిస్థితి తలెత్తింది.

గతేడాది నీటి ఎద్దడితో..

మండలంలోని పెద్దదేవులపల్లిలో 2000 ఎకరాల విస్తీర్ణంలో చిన్న చెరువు, పెద్దచెరువు అని రెండు ఉన్నాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాల్వ నుంచి నీటి విడుదల చేసిన వెంటనే ఈ చెరువులకు చేరుకుంటుంది. అనంతరం ఈ చెరువులకు ఏర్పాటు చేసిన రెండు పెద్ద గేట్లు ఎత్తితేనే ఖమ్మం వరకు నీటి విడుదల సాధ్యమవుతుంది. అయితే పెద్ద దేవులపల్లి చెరువులకు సాగు నీటి అవసరాలకు డీఎస్–1, డీఎస్–2 తూములు ఏర్పాటు చేశారు. సుమారు రెండు తూముల కింద 3 వేల ఎకరాల్లో సాగు భూమి విస్తీర్ణం ఉంది. దీంతో పాటు మిర్యాలగూడ మున్సిపాలిటీకి పెద్ద దేవులపల్లి చెరువు సమీపంలో ఉండడంతో పట్టణానికి, సమీప గ్రామాలకు తాగు నీరు అందించడానికి పైప్‌లైన్లు ఏర్పాటు చేశారు. నిత్యం పైప్‌లైన్‌ల ద్వారా తాగు నీరు అందుతుంది. అయితే గత ఏడాది సకాలంలో వర్షాలు పకడపోవడంతో నీటి ఎద్దడి ఏర్పడింది. మిర్యాలగూడ మున్సిపాలిటీకి తాగు నీటిని అందించడానికి చెరువులోని నీటిని వృథా చేయకుండా లీకులు లేకుండా ఉండడానికి చర్యలు చేపట్టారు. ఇదే క్రమంలో డీఎస్–2 తూము గేటు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో నీరు లీకులను ఆపడానికి మున్సిపాలిటీ అధికారులు, ఎన్నెస్పీ అధికారులు తూములో బలంగా రాళ్లను ఇరికించారు. దీంతో ఇప్పుడు డీఎస్–2 తూములో రాళ్లు ఇరుక్కుని ఉండడంతో ఆ తూము కింద ఉన్న 1200 ఎకరాలకు సాగు నీరు అందడంలేదు.

రాళ్లు తీస్తేనే సాగునీరు

ఎన్నెస్పీ అధికారుల నిర్లక్ష్యం వల్ల డీఎస్–2 తూములో ఇరుక్కున్న రాళ్లను తొలగించకపోతే ఈ తూము కింద పెద్దదేవులపల్లి, బాబుసాయిపేట, నర్లకంటిగూడెం, చిల్లాపూరం, తుంగపాడు రైతులు పొలాలకు నీరు అందదు. రైతులు తూములో ఇరుక్కుపాయిన రాళ్లను తొలగించడానికి పలు రకాలుగా ప్రయత్నలు చేసినా ఫలితంలేకుండా పాయింది. దీంతో నాట్లు వేసుకోవడానికి సాగు నీరు అందండలేదు. కొందరు రైతులు సాగు నీటి అవసరానికి చెరువుకు ఎయిర్ పైప్‌లు ఏర్పాటు చేసుకున్నారు. తూములో రాళ్లు తొలగించాలని ఎన్నెస్పీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తూములో రాళ్లు తొలగించాలి



డీఎస్–2 తూములో రాళ్లు ఇరుక్కపోవడంతో నీళ్లు రావడంలేదు. నాట్లు వేద్దామంటే ఇబ్బందిగా ఉంది. మేము ఎన్ని ప్రయత్నాలు చేసినా తూములోని రాళ్లు రావడంలేదు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా అసలు చూడడం లేదు. జిల్లా అధికారులు స్పందించి డీఎస్–2 తూములో రాళ్లు తొలగించి సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలి

– అంబటి వెంకన్న, రైతు, పెద్దదేవులపల్లి

సాగు, తాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్


సమావేశం గదిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, డీఎస్పీ, తదితరులు

డిండి : ప్రతి గ్రామానికి తాగు, సాగు నీరందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనుల పురోగతి, నూతన ప్రతిపాదిత ప్రాజెక్టులపై ఆదివారం నిర్వహించే సమీక్ష ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమావేశానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏడారిగా మారిన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లోని రిజర్వాయర్ల పెండింగ్ పనులను రానున్న రెండున్నరేండ్ల కాల వ్యవధిలో పూర్తి చేసి డిండి ఎత్తిపోతల పథకం ద్వారా 3.5లక్షలు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 4లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయ భూములు కోల్పోయిన అర్హులైన రైతులకు త్వరలోనే పట్టాలు ఇప్పించే విషయాన్ని సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆయన వెంట దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, సీఐ సురేష్, ఎస్ఐ.రాజు, ఇరిగేషన్ డీఈ భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, గడ్డమీది సాయికుమార్, నూకం వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, ఖలీం, బాలయ్య, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత


శంకుస్థాపన పూజలో పాల్గొన్న మాజీ మంత్రి జానారెడ్డి

హాలియా : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం హాలియా పట్టణంలోని శ్రీ స్వయంభూ భక్తాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సదంర్భంగా మాజీ సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాతంత లభిస్తుందన్నారు. అనంతరం పురోహితులు వేద మంత్ర ఉచ్చరతో పూజ కైంకర్యాలు నిర్వహించి యంత్రస్థాపన కార్యక్రమాల ను నిర్వహించారు. మాజీ సీఎల్పీనేత జానారెడ్డి సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్వాహణకు రూ.10లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నారాయణ గౌడ్, వెంకట్‌రెడ్డి, రామాలయం అధ్యక్షుడు మోహన్‌రావు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి, కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, రేపాల వెంకన్న, శ్రీనివాస్, సక్రునాయక్, రమేష్, కర్ణసాగర్, పురోహితులు రమణాచార్యులు, మురళి, వెంకటాచార్యులు ఉన్నారు.

అవయవదానంపై అవగాహన కల్పించాలి


సదస్సులో మాట్లాడుతున్న సీతామహాలక్ష్మి

మిర్యాలగూడ టౌన్ : అవయవదానంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆలిండియా శరీర అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు గూడూరు సీతమహాలక్ష్మి అన్నారు. శనివారం వాసవీ క్లబ్, శరీర అవయవ దాతల సంఘం, సావిత్రీబాయిపూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక కెఎల్ఎన్ జూనియర్ కళాశాలలో ×అవయవదానం–ప్రాణదానం€ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో అవయవదానం అవశ్యకత గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా ఆగస్టు 13న ప్రపంచ అవయవదాన దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఎవరైనా అవయవదానం చేయించాలనే అనుకునే వారు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వం అవయవదానం, శరీరదానానికి బాధ్యత తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రజల్లో చైతన్య, అవగాహన కార్యక్రమాలు చేపటడుతున్నట్లు తెలిపారు. దేశంలో మొదట అవయవదానానికి మార్పిడి జరిగిన ఆగస్టు 3న జాతీయ అవయవదానం దినోత్సవంగా ప్రకటించడాన్ని తాము స్వాగతిస్తున్నామని అన్నారు. ఇక నుంచి ఆగస్టు 3 వతేదీ నుంచి ఆగస్టు 13వ తేది వరకు పది రోజుల పాటు అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి. రాష్ట్ర నాయకులు కన్యాకుమారీ, కృష్ణా, కోల సైదులు, మిట్టపల్లి విజయభాస్కర్. సింగు రాంబాబు, సామ శ్రీనివాస్, గూడూరు శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

సాగునీరు అందించే వరకు పోరాటం

నల్లగొండ టౌన్ : నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని, అప్పటి వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12నుంచి 19వరకు గ్రామాల వారీగా సంతకాల సేకరణ, 20నుంచి 26వరకు తహసీల్దార్ కార్యాలయాల వద్ద రిలే దీక్షలు, సేకరించిన సంతకాలను సెప్టెంబర్ 2న కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

అంజయ్యకు డాక్టరేట్ రావడం అభినందనీయం


అంజయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : బహుముఖ ప్రజ్ఞాశాలి రావిరాల అంజయ్యకు డాక్టరేట్ రావడం అభినందనీయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన అంజయ్య సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అంజయ్య ఉపాధ్యాయుడిగా, రచయితగా, కవిగా, గాయకుడిగా, నటుడిగా అందరి మన్ననలను పొందుతున్నాడన్నారు. అనంతరం అంజయ్యను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, శ్రీనివాస్, రాజు, మారం శ్రీనివాస్, రాపోలు పరమేష్, మాలోతు దశరథ నాయక్, సోమయ్య, గోపయ్య, మట్టయ్య, ఎడ్విన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అందజేశారు. శనివారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన 91మంది లబ్ధిదారులకు రూ. 23,37,000 లక్షల విలువల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, పెద్దిరాజు యాదవ్, జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, నాయకులు లింగయ్య యాదవ్, ఆంజాద్‌ఖాన్, అబ్దుల్ హలీం, జలీల్, సీకే యూత్ అధ్యక్షుడు బండి రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్దిమడుగు మార్క్, రమావత్ రవికుమార్ నాయక్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దు

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామా హరే కృష్ణ సంస్థకు అప్పగించొద్దని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కరీమున్నీసా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 13న మండల కేంద్రాల్లో విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 21న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించి విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లక్ష్మమ్మ, రుక్సాభి, పర్వీన్, కమలమ్మ, నాగమణి పాల్గొన్నారు.

'ఉపాధి'ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర



మాట్లాడుతున్న నర్సింహ

పెద్దఅడిశర్లపల్లి : జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుగురి నర్సింహ ఆరోపించారు. శనివారం దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి హామీకి కేవలం 70వేల కోట్లు మాత్రమే కేటాయించిదన్నారు. బడ్జెట్‌లో ఉపాధిహామీకి సుమారు 2లక్షల 70వేల కోట్లు కేటాయిచాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ కూలీలకు కూలి పెంచడంతో పాటు పనిదినాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంగళయ్య, సీపీఐ నాయకులు సుదర్శన్‌రెడ్డి, వెంకటయ్య, భారీములు, హుస్సేన్, శంకర్‌నాయక్, రమేష్, పుల్లయ్య, లాలయ్య, శంకర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


రోగులకు మందులు అందజేస్తున్న డాక్టర్

మిర్యాలగూడ అర్బన్ : వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి చైర్మన్ పోషం సునీతశ్రీనివాస్ అన్నారు. శనివారం దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయని సమాచారంతో తమ వంతు సాయంగా ప్రజలకు వైద్యశిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాంబాబు రోగులను పరిక్షించారు. అనంతరం రోగులకు ఆస్పత్రి యాజమాన్యం ఉచితంగా మందులు అందజేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, డాక్టర్ నేనావత్ నాగ తదితరులున్నారు.

మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు

మిర్యాలగూడ : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు ఆర్డీఓ శ్రీనివాస్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న వంద అడుగుల జాతీయజెండా నిర్మాణ పనులతోపాటు, స్వాతంత్య్ర దినోత్సవ సన్నాహక పనులను ఈనెల 13, 14న చేపడుతున్నందున, 15న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంప్ గ్రౌండ్‌లో ఈ మూడు రోజులు ప్రజలు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించొద్దని తెలిపారు. అదేవిధంగా క్యాంప్ గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్య్ర దినోత్సవం నేపథ్యంలో పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు, మున్సిపల్ కార్యాలయం నుంచి టాకా రోడ్డు వరకు, రైతు బజార్ నుంచి ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్ వరకు, ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్ నుంచి టాకా రోడ్డు వరకు, ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్ పక్కన ఉన్న ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఉన్న రోడ్లలో ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. అటుగా వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలన్నారు.

గిరిజన గురుకులంలో సమస్యలు పరిష్కరించాలి



దామరచర్లలో ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


చింతపల్లి : మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న నాయక్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలోని కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దామరచర్ల గిరిజన గురుకుల బాలికల కళాశాలలో సుమారు 380 మంది గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. కళాశాలలో నీటి సదుపాయం లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడంతో కళాశాల సమస్యలకు నిలయంగా మారిందన్నారు. కళాశాలలో అధ్యాపకుల కొరత ఉందని దీంతో విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నారన్నారు. విద్యార్థినుల సమస్యలు పరిష్కరించడంలో గురుకుల ఆర్‌సీఓ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దామరచర్ల గురుకుల కళాశాలపై దృష్టిసారించి విద్యార్థినుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ, సైదా, గణేష్, దత్తు, మధు, శివ ఉన్నారు.

సంక్షేమ హాస్టళ్ల సందర్శన

చింతపల్లి : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని సంక్షేమ హాస్టళ్ల సర్వే శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లలో నాసిరకం బియ్యంతో అన్నం పెడుతూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. సంక్షేమ హాస్టళ్లు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు దుప్పట్లు, బట్టలు నేటి వరకు అందించలేదన్నారు. నాసరికం బియ్యం అందించడంతో విద్యార్థులు భోజనం తినలేకపోతున్నారన్నారు. తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బుడిగ వెంకటేశ్ చరణ్, ఇద్దిరాములు, రాజశేఖర్, శివ, రాజు, శివయ్య పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ ఎన్నిక




ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన సైదులు, శివ


జిల్లా కోశాధికారిగా ఎన్నికైన లక్ష్మణ్

త్రిపురారం, మిర్యాలగూడ టౌన్, పెద్దఅడిశర్లపల్లి : బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులుగా త్రిపురారం మండలంలోని కంపసాగర్‌కు చెందిన మేదిరి సైదులు, మిర్యాలగూడ పట్టణానికి చెందిన శివ, జిల్లా కోశాధికారిగా గుడిపల్లి మండలంలోని భీమనపల్లికి చెందిన తకెళ్ల లక్ష్మణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా జిల్లా కార్యదర్శిగా ఉబ్బపల్లి నాగరాజు అలియాస్ నంద, కార్యవర్గ సభ్యులుగా పగిడిపల్లి సోమయ్యలను నియమించారు. ఈ మేరకు శనివారం బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక ముని కుమార్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారికి నియామక పత్రం అందజేశారు. వారి ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ గురుకులంలో కోతులు, కుక్కల బెడద




పాఠశాల ఆవరణలో సంచరిస్తున్న కోతులు, కుక్కలు

కొండమల్లేపల్లి : స్థానిక కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉందని, ఎప్పుడు ఎక్కడి నుంచి దాడి చేస్తాయోనని విద్యార్థినులు, ఉపాధ్యాయులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ శౌరీలుని వివరణ కోరగా కుక్కల వల్ల, కోతుల వల్ల విద్యార్థినులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో డ్రెయినేజీ సమస్య ఉందని, డ్రెయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం మార్గం చూపాలని స్థానిక ఎంపీడీఓ, మాజీ ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు.

సాగునీరు అందించే వరకు పోరాటం

నల్లగొండ టౌన్ : నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని, అప్పటి వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12నుంచి 19వరకు గ్రామాల వారీగా సంతకాల సేకరణ, 20నుంచి 26వరకు తహసీల్దార్ కార్యాలయాల వద్ద రిలే దీక్షలు, సేకరించిన సంతకాలను సెప్టెంబర్ 2న కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, లక్ష్మీనారాయణ, మహేష్, దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా'ను విజయవంతం చేయాలి


పెద్దఅడిశర్లపల్లి : మాట్లాడుతున్న నర్సింహ

పెద్దఅడిశర్లపల్లి : ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు ఈ నెల 13 నుంచి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి హర్ ఘర్ తిరంగాను విజయవంతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ కోరారు. శనివారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు జల్దా భాస్కర్, అంజనేయులు, బిక్షపతి, నాగేంద్ర, శ్రీను తదితరులున్నారు.

చింతపల్లి : భారత స్వాతంత్య్ర దినోత్స వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆశయ సాధనలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో శనివారం బీజేపీ నాయకులు హరఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి చనమోని రాములతో పాటు బీజేపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్‌యాదవ్, సముద్రాల నాగేష్, కుకుడపు రామకృష్ణ, నల్ల సైదులు, బొడ్డు మహేష్, చెన్నయ్య, గజ్జె అభినవ్, వెంకటరమణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.